





# ప్రజలలో నాడు... ప్రజల కోసం నేడు

## జననేత పాదయాత్రకు మూడేళ్ళు!

**కొన్ని అడుగులు చరిత్రలో నిలిచిపోతాయి.**
**కొన్ని అడుగులు చరిత్రను మారుస్తాయి.**

2017 నవంబరు 6న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు వేసిన తొలి అడుగు
ఆ తరవాత 3648 కిలోమీటర్లు ముందుకేగింది.
13 జిల్లాల్లో 14 నెలలపాటు వేసిన ఆ అడుగులు
ఈ రాష్ట్ర చరిత్రను ఎంతగా ఎలా మార్చాయో
ఈ 17 నెలల పాలనలో మనందరికీ అణువణువునా
కనిపిస్తోంది. కాబట్టే "ప్రజలలో నాడు... ప్రజల కోసం నేడు"
అన్న నినాదంతో, పాదయాత్ర ప్రారంభానికి
మూడేళ్ళయిన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ
సగర్వంగా ప్రజలముందుకు వెళుతోంది.




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలయింది. అలాగే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి 67 సంవత్సరాలయింది. ఈ మొత్తం చరిత్రలో వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ముఖ్యమంత్రులను వేళ్ల మీద కూడా లెక్క పెట్టలేం. కానీ 17 నెలల పాలనలోనే మొత్తంగా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన మహానాయకుడిగా జగన్‌గారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. అది వ్యవసాయం కానివ్వండి... గ్రామం కానివ్వండి... మహిళా సాధికారిత కానివ్వండి... పిల్లల చదువులు కానివ్వండి... ఉద్యోగాలు కానివ్వండి... వైద్య ఆరోగ్య రంగం కానివ్వండి... ఒక నాయకుడిలా మాత్రమే కాకుండా ఒక దార్శనికుడిలా ఆయన పరిపాలన ప్రారంభం అయ్యింది.

## ఒక గ్రామాన్నే తీసుకుందాం..

- గ్రామంలో ఒక పింఛన్, ఒక రేషన్, ఒక ఆరోగ్యశ్రీ కార్డు, ఒక ప్రభుత్వ పథకం శాంక్షన్, ఒక సామాజిక వర్గాలకు-వృత్తి వర్గాలకు సంబంధించిన లబ్ధిదార్ల గుర్తింపు... ఇలా ఏది తీసుకున్నా గతంలో అధికార్ల చుట్టూ ప్రజలు తిరిగే వారు. ఇప్పుడు మనమంతా ఏం చూస్తున్నాం? వాలంటీర్లే లబ్ధిదార్ల కోసం వెతికి నమోదు చేసి ప్రభుత్వ పథకాలను కానివ్వండి, సంక్షేమ కార్యక్రమాలను కానివ్వండి... వారికి వారుగా తలుపుతట్టి అందించే ప్రభుత్వాన్ని చూస్తున్నాం.
- ఉదాహరణకు వృద్ధాప్య పింఛన్‌నే తీసుకోండి. గతంలో కేవలం రూ. 1000 ఉండేది, ఇప్పుడది పాలన ప్రారంభంలోనే రూ.2,250 అయ్యింది. ఆ పింఛన్ కోసం అవ్వాతాతలు గతంలో పంచాయతీ కార్యాలయం ముందు ఎండనక-వాననక క్యూల్లో నిలబడటం చూశాం. ఇప్పుడు పింఛన్ వారి ఇంటికే... వారి తలుపు తట్టి మరీ, అది కూడా 1వ తేదీ ఉదయాన్నే... ఒక జీతం అందినట్టుగా అందుతోంది, ఎంతటి మార్పు ఇది?
- అలాగే, ప్రభుత్వ సేవల కోసం గతంలో ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ, లేదా మరో గవర్నమెంటు ఆఫీస్ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండేది. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్... ఇలా ఏది కావాలన్నా లంచాలు, ఆ పైన నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు అవే పనులు వెంటనే జరిగేలా 2000 జనాభాకు ఒకటి చొప్పన గ్రామ సచివాలయాలు ప్రారంభం అయ్యాయి, గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటో చేసి చూపించిన తొలి రాష్ట్రం మనది. దాన్ని సాకారం చేసిన తొలి ముఖ్యమంత్రి మన జగనన్న. ఎంతటి మార్పు? 500కు పైగా సేవలు గ్రామ సచివాలయంలోనే లభించటం నిజానికి దేశ చరిత్రలోనే ఎంతటి మార్పు? అందుకోసం ఏకంగా 10 నుంచి 12 మంది ప్రభుత్వ ఉద్యోగుల్ని నియమించటం, 50 ఇళ్ళకు ఒకరు చొప్పన వాలంటీర్‌ను నియమించటం... ఇవన్నీ ఎంతటి మార్పులు? ఇవన్నీ అందరి కంటికి కనిపించే మార్పులు.

ఇవి మాత్రమే కాదు.. ఒక గ్రామాన్ని తీసుకుంటే.... రైతు కోసం ఒక ప్రత్యేక కార్యాలయం ఉండటాన్ని ఇంతకు ముందు ఎన్నడైనా ఊహించామా? రైతే రాజు అని ఏటా ఒక రోజు నినాదం ఇస్తే సరిపోదు. రైతుకు ఉన్న సమస్యలు విత్తనంతో ప్రారంభమై అమ్మకం వరకు అడుగడుగునా ఉన్నాయని గమనించి, ఆ సమస్యలన్నింటికీ పరిష్కారం తానే వెతికిన మహానేత కాబట్టే, రాష్ట్ర వ్యాప్తంగా... రైతు భరోసా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలతోపాటు... రైతు పొలం వద్దకే వచ్చి వ్యవసాయ ఉత్పత్తిని కొనే వరకు మార్పులకు మన గ్రామం వేదిక అవుతోంది. ఇవన్నీ మన కళ్ళకు కనిపిస్తున్నాయి.

- రాష్ట్రంలోని ప్రతి గవర్నమెంటు స్కూల్ పూర్తిగా మారిపోతోంది. ఒక్క స్కూల్ మాత్రమే కాకుండా బడికి వెళ్ళే పిల్లలు కాన్వెంట్‌కు వెళ్ళినట్టుగా టై కట్టుకుని, షూస్ వేసుకుని, యూనిఫాంలో... బ్యాగ్‌తో ఠీవిగా స్కూలుకు వెళుతుండటాన్ని మనమంతా చూస్తున్నాం. ఇది వ్యవస్థను మార్చాలన్న సంకల్పం. దీనికి మూలం ప్రజా సంకల్ప యాత్రలో ఉంది. ఇది ఎంతటి గొప్ప సంకల్పమో మనమంతా చూస్తున్నాం. చదువు అంటే కేవలం సంతకం పెట్టటం మాత్రమే కాదు... వారి భవిష్యత్తును వారు లిఖించుకునేలా, ప్రపంచంలో ఎక్కడైనా బతకగలిగేలా చదువులుండాలన్న విజన్ ఉండబట్టే బడిలో చదివే వారి బతుకులు మారబోతున్నాయన్న నమ్మకాన్ని ముఖ్యంగా గవర్నమెంటు బడులకు పిల్లల్ని పంపించే తల్లిదండ్రుల్లో, పిల్లల్లో చూస్తున్నాం. మా జగన్ మామ ముఖ్యమంత్రి అయ్యాడు కాబట్టే మేం తినే ముద్ద నుంచి, మేం వేసుకునే బట్టల నుంచి... మా స్కూల్ బ్యాగ్ నుంచి... మా చదువుల మీడియం నుంచి... ప్రతి ఒక్క విషయంలో మార్పులు తీసుకువస్తున్నాడన్న ఆ నమ్మకం ఎక్కడినుంచి వచ్చిందంటే... ప్రజలతో మన నాయకుడికి ఉన్న కనెక్టివిటీ నుంచి... వారి పట్ల ఆయనకు గుండెల నిండా, నరనరానా ఉన్న ప్రేమ నుంచి వచ్చింది. వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉండి ఆలోచించటం వల్ల ఈ మార్పును గ్రామగ్రామంలో, ఇంటింటా చూడగలుగుతున్నాం. ఒక్క బడులే కాకుండా కాలేజీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన... అన్నింటికీ మించి, అమ్మ ఒడిలో ఉండగా తన బిడ్డగురించి ప్రతి తల్లీ కనే కలల గురించి... వారి బంగారు భవిష్యత్తును ఎలా ఊహించుకుంటుందో తెలిసిన వ్యక్తిగా అమలు చేస్తున్న అమ్మ ఒడి పథకం... ఒక ఇంట్లో, ఒక కుటుంబంలో, పేద వర్గాల ఆలోచనల్లో ఎంతటి ఆత్మవిశ్వాసంతో కూడిన మార్పులు తీసుకువచ్చిందో మనమంతా చూస్తున్నాం.
- ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్నే తీసుకోండి. వాటి స్వరూపం మారుతోంది. మొత్తంగా వైద్యానికి సంబంధించిన ఫిలాసఫీయే మారిపోయింది. ఏకంగా 1200 సంఖ్యలో 108, 104 వాహనాలు ఒకే రోజు రాష్ట్రమంతటికీ వెళుతుంటే దేశమంతా నివ్వెరపోయి... లేచి నిలబడి శెభాష్ అంటూ అభినందించింది. రూ. 1000 ఖర్చు దాటిన జబ్బులన్నింటిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకవచ్చి ప్రజలందరికీ ఆరోగ్య భరోసాను కల్పించడాన్ని మనం చూశాం. చివరికి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి అవసరమైన రోగులకు కూడా సాయం అందుతోంది. ఇటువంటి మరో ప్రభుత్వాన్ని భారతదేశ చరిత్రలో చూశామా? మనిషి ప్రాణానికి ఎంతటి విలువ దక్కుతోందో చూడాలంటే ఇద్దరే ఇద్దరు... ఆ నాడు రాజన్న, నేడు జగనన్న!
- ఒక రైతుకు ఏటా రూ. 13,500 చొప్పన సాయం అందించిన ప్రభుత్వాన్నిగానీ, అందిస్తున్న ప్రభుత్వాన్నిగానీ దేశ చరిత్రలో చూశామా? గ్రామాల చరిత్రను, రైతు చరిత్రను పునర్‌లిఖిస్తున్న ప్రభుత్వంగా రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు మొదలు, స్వల్పకాలం మాత్రమే నిల్వ ఉండే వ్యవసాయోత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుండటాన్ని కూడా మనమంతా ఈ 17 నెలల్లోనే చూస్తున్నాం.
- ఒక మత్స్యకారుడు, ఒక నేతన్న, ఒక టైలర్, ఒక బార్బర్, ఒక ఆటోవాలా... ఇలా ప్రతి ఒక్కరి కుటుంబాల్లో వెలుగులు నింపటానికి చేసిన ప్రయత్నాలు ఆయా సామాజిక, వృత్తి వర్గాలవారిని చూస్తే రాష్ట్రమంతటా కళ్ళకు కడుతున్నాయి.
- తల్లి గర్భంలో శిశువుకు పౌష్టిక ఆహారం అందించే సంపూర్ణ పోషణ నుంచి అవే అంగన్‌వాడీల్లోనే కాన్వెంట్ చదువులు చదివే పిల్లల మాదిరిగా కిండర్ గార్టెన్‌లో ఎల్.కె.జి., యు.కె.జి. చదువులు... లేదా పీపీ-1, పీపీ-2 చదువులు చెప్పించే ఏర్పాటు నుంచి ఆరేళ్ళు వచ్చే వరకు పిల్లల సంపూర్ణ పోషణ, పేద తల్లులకు పౌష్టికాహారం అందించటం వరకు... 60 ఏళ్ళనుంచి అందించే వృద్ధాప్య పింఛన్ మాత్రమే కాకుండా 45 ఏళ్ళ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 అందించే చేయూత వరకు ; 90 లక్షల మందికి అందించిన ఆసరా వరకు.. ఏ ఒక్క పథకాన్ని తీసుకున్నా అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి చేస్తున్న గట్టి ప్రయత్నం కనిపిస్తుంది.
- వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు మొదలు, ఆలయ బోర్డుల వరకు రాజకీయ నియామకాల్లో ఇంతకు ముందు ఏనాడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం స్థానం కల్పించటాన్ని గానీ. మొత్తం నియామకాల్లో 50 శాతం మహిళలకు కేటాయించటాన్నిగానీ, నామినేషన్ వర్క్‌లలో కూడా ఇదే విధానాన్ని పాటించటాన్నిగానీ ఇంతకు ముందు ఏనాడైనా చూశామా?
- 75 శాతం లోకల్ రిజర్వేషన్లుగానీ, బీసీలకు ప్రత్యేక, శాశ్వత కార్పొరేషన్‌గానీ... ఇందులో ఏ ఒక్కటీ ఉద్యమాల ద్వారా వచ్చినవి కావు. తానే ఒక ప్రజా ఉద్యమంగా మారిన మహానాయకుడి ఆలోచనలకు ప్రతిరూపంగా ఈ పథకాలన్నీ వచ్చాయి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, కోవిడ్ వల్ల ఆదాయం పడిపోయినా... కచ్చితంగా అమలు అవుతున్నాయి.

ఇదీ మన జగనన్న పాలన గొప్పదనం.

## ఇచ్చిన మాటకు కట్టుబడి...

- ఒక నాయకుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడకపోతే, అటువంటి నాయకుడిని ప్రశ్నించే వ్యవస్థ కావాలని జగన్‌గారు నమ్మారు. 2014లో మోసం చేసి అధికారం తెచ్చుకుని, ఏ ఒక్క హామీనీ అమలు చేయని ప్రభుత్వాన్ని మనమంతా చూశాం. ఇప్పుడు, అధికారంలోకి వస్తూనే మేనిఫెస్టోను భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా భావించే నాయకత్వాన్ని చూస్తున్నాం. ఏడాది పాలన లోపే 90 శాతం వాగ్దానాలను అమలు చేయటమో లేక, ఏ రోజునుంచి అమలు చేస్తున్నదీ క్యాలండర్‌తో సహా బుక్‌లెట్ రూపంలో తయారు చేయించి ఇంటింటికీ పంపించిన ఏకైక ప్రభుత్వం, భారతదేశ చరిత్రలో? కేవలం మన జగనన్న ప్రభుత్వం మాత్రమే.

ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలుగా ఇంకా ఎన్నో మరెన్నో కార్యక్రమాలు..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

Printed By______________________ Published at__________________